క్లుప్తంగా

సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలి

బజార్‌హత్నూర్: ప్రతిఒక్కరూ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలని ప్రవాస భారతీయుడు చట్ల నందుకుమార్ అన్నారు. శనివారం వివేకనంద యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పరచ లావణ్య, ఎంపీటీసీ లక్కం తిరుమల, ఉప సర్పంచ్ చట్ల వినిల్, ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, స్వప్న, సులక్షణ పాల్గొన్నారు.

ఘనంగా భోగి పండుగ


భోగి పండ్లు పోస్తున్న అంగన్‌వాడీ టీచర్

తాంసి: మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం భోగి పండుగ ఘనంగా జరుపుకున్నారు. ఇంట్లో పనికిరాని సామగ్రిని కాల్చి భోగి మంటలు వేసుకున్నారు. ఉదయం పిల్లలకు భోగి పండ్లు పోశారు. భీంపూర్ మండలంలోని అంతర్గాం గ్రామంలో అంగన్‌వాడీ టీచర్ పుష్పాంజలి ఇంటి వద్ద సామూహికంగా భోగి పండ్లు పోశారు. మహిళలు నోములు ఇచ్చిపుచ్చుకున్నారు.

పనులు పూర్తి చేయాలి

నార్నూర్: మన ఊరు.. మన బడి కార్యక్రమంలో భాగంగా కొనసాగుతున్న పనులను పూర్తి చేయాలని కోఆప్షన్ సభ్యుడు షేక్ దస్తగీర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం జెడ్పీ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పనుల్లో నాణ్యత పాటించి వేగవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో కాంట్రాక్టర్ సలీమ్, తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు వ్యాపారులపై కేసు

ఎదులాపురం: నిషేధిత మంజా విక్రయించిన ముగ్గురి వ్యాపారులపై వన్‌టౌన్ వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. వన్‌టౌన్ సీఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం స్టేషన్ పరిధిలో పలు దుకాణాల్లో సోదా నిర్వహించారు. మంజాను అక్రమంగా విక్రయిస్తున్న పట్టణానికి చెందిన వైద్య దుషంత్, విజయ్ కాంబ్లే, కూరగాయల శ్రీనివాస్ అనే వ్యాపారులపై కేసులు నమోదు చేశారు. వారి నుంచి రూ.19,200 విలువగల మంజాను స్వాధీనం చేసుకున్నారు.

వివేకానందకు నివాళి

తలమడుగు: మండలంలోని కుచులాపూర్‌లో శనివారం స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు 6 తేదీ నుంచి 14వరకు స్వామి వివేకానంద జయంతి, యువజన వారోత్సవాలు జరుపుకోవడం జరిగిందన్నారు. వివేకానంద చిత్రపటంతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రభ, రాజేశ్వర్, వామన్, దేవ్‌రావు, దీపక్, సదాశివ్, రవీందర్ పాల్గొన్నారు.

రేషన్ పంపిణీ ప్రారంభం


రేషన్ పంపిణీ చేస్తున్న డీలర్

బేల: మండలంలోని సదల్‌పూర్‌లో శనివారం ఎట్టకేలకు ఆదివాసీ కుటుంబాలకు రేషన్ బియ్యం పంపిణీని డీలర్ రమేష్ ప్రారంభించారు. గతంలో గ్రామానికి 3.5 కిలోమీటర్ల దూరంలోని జూనోని రేషన్‌షాపులో బియ్యం పంపిణీ చేసేవారు. పలుమార్లు ఆదివాసీలు నిరసన తెలిపి దూరం, రవాణా చార్జీల భారాన్ని మండల తహసీల్దార్, ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన అధికారులు రేషన్ పంపిణీకి చర్యలు చేపట్టారు. దీంతో స్థానికంగా రేషన్ బియ్యం పంపిణీ ప్రారంభం కావడంతో ఆదివాసీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

తలమడుగు: ఈనెల 26 నుంచి గ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని జెడ్పీటీసీ గోక గణేశ్‌రెడ్డి, మండల కన్వీనర్ రాజేశ్వర్ అన్నారు. శనివారం మండలంలోని భరంపూర్‌లో నాయకులతో సమావేశం నిర్వహించారు. పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు కృషి చేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు ప్రకాష్ రావు, మాజీ జెడ్పీటీసీ బాబన్న, ప్రతాప్, రమేశ్‌రెడ్డి, రఫీక్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ఉట్నూర్‌రూరల్: గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న తమ సమస్యలు పరిష్కరించాలని కుక్, కామాటి, శానిటేషన్ వర్కర్లు కోరారు. ఈమేరకు ఆ సంఘం నాయకులు శనివారం ఐటీడీఏ పీవో వరుణ్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు.

కల్యాణం.. కమనీయం


కల్యాణం జరిపిస్తున్న గ్రామస్తులు


ఉత్సవమూర్తులు

తాంసి: భీంపూర్ మండలంలోని నిపాని గ్రామంలో శ్రీ భూగోదా వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం వైభవంగా గోదాదేవి కల్యాణాన్ని నిర్వహించారు. వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయ ప్రాంగణంలో వేద పండితులు మరిగంటి రామగోపాలచార్యులు, నేరేళ్ల కల్యాణచార్చులు, జోగు పరమేశ్వరయ్య ఆధ్వర్యంలో చతుస్థాచార్చన, పంచవక్త హవనము, హోమ కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం గోదాదేవి కల్యాణ్నాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గంగాధర్ రెడ్డి, సంతోష్, సుగుణాకర్ రెడ్డి, రాజన్న, అనిల్ పాల్గొన్నారు.

బోథ్: మండలంలోని కుచలాపూర్ వేంకటేశ్వర ఆలయంలో శనివారం శ్రీగోదాదేవి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండలానికి చెందిన భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పూజారి పండరి, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.


పూజలు చేస్తున్న భక్తులు

అటెన్షన్ ప్లీజ్.. నిలిచిన ప్రహరీ పనులు



బేల: మండల కేంద్రంలోని తెలుగు మీడియం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రహరీ నిర్మాణ పనులు 5 నెలల క్రితం ప్రారంభించారు. కానీ పునాది స్థాయిలో పనులు నిలిచిపోయాయి. దీంతో పాఠశాల ప్రాంగణంలో పశువులు, పందులు తిరుగుతున్నాయి. అధికారులు స్పందించి ప్రహరీ నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

- సంబంధిత అధికారి: సంజయ్, జేఈ ఎస్ఎస్ఏ, ఫోన్: 86391 54654

భవన నిర్మాణం ప్రారంభించాలి


ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కైలాస్‌నగర్: జిల్లా కేంద్రంలోని పిట్టలవాడలో మాంగ్ కులస్తులకు కేటాయించిన స్థలంలో అన్నభావు సాఠే భవన నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని భారతీయ సాహిత్య సామ్రాట్ అన్నాభావు సాఠే అసోసియేషన్ నాయకులు కోరారు. శనివారం ఎమ్మెల్యే జోగు రామన్నను శాంతినగర్‌లోని తన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ.. త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చినట్లు సంఘం బాధ్యులు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి నాందేవ్, ఉపాధ్యక్షుడు భట్లాడే సూర్యకాంత్, అర్జున్, డికే జ్ఞానోబా, జాదవ్ గణేష్, కాంబ్లే శంకర్, సంబాజీ, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు


బహుమతి అందజేస్తున్న నాయకులు


బహుమతులు అందజేస్తున్న జెడ్పీచైర్మన్

నేరడిగొండ: మండలంలోని తేజాపూర్‌లో కృషి మిత్ర యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీ నిర్వహించారు. అనంతరం సర్పంచ్ బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రఫూల్ చందర్‌రెడ్డి, యూత్ సభ్యులు అశోక్, మహేష్, రవి, రంజిత్, బాబు, రాజు, సతీష్, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: మండల కేంద్రంలోని హనుమాన్ మందిరంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. జెడ్పీచైర్మన్ జనార్దన్ రాథోడ్, జెడ్పీటీసీ చారులత రాథోడ్ పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో షికారి శ్రీనివాస్, ఆడే ప్రకాశ్, రామగిరి శ్రీనివాస్, సాయినాథ్, రామగిరి పాలొన్నారు.

ఉట్నూర్: మండలంలో సంక్రాంతి సంబురాలు మొదలయ్యాయి. శనివారం ఉట్నూర్ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో మహిళ ఉద్యోగులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఆర్టీసీ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జనార్దన్ మాట్లాడుతూ.. మహిళ ఉద్యోగులు వేసిన ముగ్గుల ఫొటోలను ఆర్టీసీ డీఎంకు పంపించడం జరిగిందన్నారు. గెలుపొందిన వారికి జనవరి 26న బహుమతులు అందిస్తామన్నారు.


ముగ్గులు వేస్తున్న మహిళా ఉద్యోగులు

ఎదులాపురం: ఆదిలాబాద్ పట్టణంలోని న్యూ హౌసింగ్ బోర్డు కాలనీలో ముగ్గుల పోటీ నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గణేష్ రెడ్డి పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న జెడ్పీచైర్మన్

ఉట్నూర్‌రూరల్: ఈనెల 22న గోదావరిఖనిలో నిర్వహించే నేతకాని మహార్ ఆత్మీయ సమ్మేళనం సభ పోస్టర్‌ను జెడ్పీచైర్మన్ రాథోడ్ జనార్దన్ శనివారం ఆవిష్కరించారు. సభకు నేతకానీలు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి మహేందర్, గంగేశ్, జాడి కేశవ్, రవికాంత్ పాల్గొన్నారు.

సమాచారం

నేడు దుప్పట్లు పంపిణీ

ఉట్నూర్: సంక్రాంతి పండుగ సందర్భంగా ఆదివారం దుప్పట్లు పంపిణీ చేయనున్నట్లు జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని తిరుమల ఫంక్షన్ హాల్ ఉదయం 11 గంటలకు కార్యక్రమం ప్రారంభమౌతుందన్నారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న, మాజీ ఎంపీ నగేశ్, మహిళ కమిషన్ సభ్యురాలు ఈశ్వరీ బాయి, హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

20న మండల సర్వసభ్య సమావేశం

బేల: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో ఈనెల 20న ఉదయం 11:30 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో భగత్ రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు ప్రగతినివేదికలతో హాజరు కావాలని కోరారు.

20న షటిల్ టోర్నమెంట్

ఇచ్చోడ: మండల కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో లోక శ్రీనివాస్‌రెడ్డి స్మారక షటిల్ టోర్నమెంట్‌ను ఈనెల 20 నుంచి 22 వరకు నిర్వహించనున్నట్లు ఇచ్చోడ బ్యాడ్మింటన్ క్లబ్ సభ్యులు కమల్‌కిషోర్, శాహిద్, రాథోడ్ అనిల్ తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ.. ఎంట్రీఫీజు రూ. 500 చెల్లించి, ఈనెల 19లోపు జట్టుపేరు నమోదు చేసుకోవాలన్నారు. గెలుపొందిన జట్టుకి 20,051 అందజేస్తామన్నారు. వివరాలకు 98855 50155, 80966 50216 సంప్రదించాలని కోరారు.

క్రీడలతో మానసికోల్లాసం


క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న భోజారెడ్డి

తాంసి: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. శనివారం భీంపూర్ మండలంలోని గుబిడి గ్రామంలో యువజన సంఘం ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని, సరదాగా యువకులతో క్రికెట్ ఆడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ మారుమూల గ్రామంలో క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రతీ గ్రామంలో ఇలాంటి పోటీలు నిర్వహించేందుకు తమవంతు సహాయ సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతాప్, జెడ్పీటీసీ సుధాకర్, ఎంపీపీ సంతోష్, మొట్టె కిరణ్, సర్పంచ్‌లు నరేందర్, గంగారం, కృష్ణ పాల్గొన్నారు.

తాంసి: క్రీడలతో గ్రామాల సత్సంబంధాలు మెరుగుపడుతాయని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్ అన్నారు. శనివారం భీంపూర్ మండలంలోని మార్కగూడలో మడావిరాజు స్మారకార్థం యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఏటా సంక్రాంతి పండుగను పురస్కరించుకొని క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సునీత, భీంపూర్ సర్పంచ్ లింబాజీ, గ్రామ పటేల్ వెంకట్రావ్, రామారావు, అశోక్, విశాల్, వేదాన్ష్ పాల్గొన్నారు.

గోల్లఘాట్‌కు రోడ్డు సౌకర్యం కల్పించాలి

తాంసి: భీంపూర్ మండలంలోని గోల్లఘాట్ గ్రామానికి బీటీ రోడ్డు సౌకర్యం కల్పించాలని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి మెస్రం జంగుబాపు డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని గోల్లఘాట్ గ్రామాన్ని సందర్శించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా మెస్రం జంగుబాపు మాట్లాడుతూ.. మట్టి రోడ్డుపై వెళ్లేందుకు గ్రామస్తులు పడుతున్నారని, అధికారులు విన్నవించినా.. పట్టించుకోలేదన్నారు. కార్యక్రమంలో బోథ్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సృజన్, భీంపూర్ మండల అధ్యక్షుడు ఛత్రపతి, అరవింద్, గ్రామస్తులు పాల్గొన్నారు.


మట్టిరోడ్డు పరిశీలిస్తున్న బీఎస్పీ నాయకులు


కబడ్డీ ఆడుతున్న యువకులు


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న రాజారాం

కబడ్డీ పోటీలు

బజార్‌హత్నూర్: మండల కేంద్రంలో బీఆర్ఎస్ యువజన సంఘం మండల అధ్యక్షుడు దుబ్బుల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శనివారం అంతర్‌రాష్ట్ర కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఇందులో మొత్తం 12 జట్లు పాల్గొన్నాయి. క్రీడ పోటీల్లో గెలుపోటములు సహజమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కానిందే రాజారాం, పట్టణ అధ్యక్షుడు చట్ల జగదీష్, ఉత్తం, కుర్మే లక్ష్మణ్, అక్షయ్ కుమార్ పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: మండలంలోని వాల్గొండలో సంక్రాంతి పండుగను పురష్కరించుకొని శనివారం ఏకలవ్య ఫౌండేషన్, గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఇందులో తొమ్మిది జట్లు పాల్గొన్నాయి. అనంతరం గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కినక జుగాదిరావ్, గ్రామ పటేల్ కినక లచ్చు, ఏకలవ్య ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ పుద్దురు ముత్యం, కోఆర్డినేటర్ పెందోర్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో పూజలు


అయ్యప్పకు పట్టువస్త్రాలు తీసుకెళ్తున్న భక్తులు


పూజలు చేస్తున్న భక్తులు

ఆదిలాబాద్‌రూరల్: మకర విళక్ (జ్యోతి) పర్వదిన సందర్భంగా ఆదిలాబాద్ పట్టణ శివారులోని బేల్లూరి చాందా (టి) సమీపంలో గల అయ్యప్ప ఆలయంలో శనివారం పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గణపతి హోమం, మలయప్పన్ నిర్మలర్యం, ఉష పూజ, బ్రహ్మ కళాశాభిషేకం, అయ్యప్ప స్వామికి ప్రసన్న పూజ (పంది రెడ్డి పూజ), మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం 4.30 గంటలకు పుష్పార్చన, శబరిమలై నుంచి ఎల్ఈడీ ద్వారా దివ్య జ్ఞానజ్యోతి ప్రత్యక్ష ప్రసారం దర్శనం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కుంభోజి సూర్యకాంత్, దాముక రవీందర్, భక్తులు పాల్గొన్నారు.

ఇచ్చోడ: మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థపక అధ్యక్షుడు ఏనుగు శ్రీనివాస్ రెడ్డి ఇంటి నుంచి ఆలయం వరకు పట్టువస్త్రాలు తీసుకెళ్లారు. కార్యక్రమంలో గురు స్వాములు భీంరెడ్డి, కిష్టు, పురుషోత్తంరెడ్డి, నర్సింహారెడ్డి, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో రాణించాలి

నేరడిగొండ: క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థా యిలో రాణించాలని తెలంగాణ అధ్యాపకుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ అన్నారు. మండలంలోని వడూర్‌లో శని వారం నిర్వహించిన క్రికెట్ పోటీలను టాస్ వే సి ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో మంచి క్రీడాకారులను వెలికి తీయడానికి ఇలాంటి పోటీలు తోడ్పడతాయన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి గంధం నవీన్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు, గాదె శంకర్, వీడీసీ అధ్యక్షుడు చంద్రశేఖర్, రాం రాజేశ్వర్, ఉప్పు పోశెట్టి పాల్గొన్నారు.


పోటీలు ప్రారంభిస్తున్న బలరాం జాదవ్



రాజ భవనం..!

చూడడానికి ఇల్లే కానీ రాజ భవనంలా నిర్మించుకున్నాడు మావల మండల కేంద్రానికి చెందిన పరిష్. యోగా, వ్యాయాయం చేసేందుకు ప్రత్యేక జిమ్, స్విమ్మింగ్ పూల్, మినీ థియేటర్, భవనంపై త్రీడీ ప్రాజెక్టర్ ఇలా లగ్జరీ వసతులతో నిర్మించుకున్నాడు. సుమారు రూ.6 కోట్లు వెచ్చించాడు. అటుగా వెళ్తున్న వారిని ఈ భవంతి ఆకర్షిస్తోంది.

- సాక్షి, ఫొటోగ్రాఫర్, ఆదిలాబాద్

